RNI-TELTEL/2017/72695

31 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్


సంపుటి : 6, సంచిక :177

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## రాష్ట్రంపై ఆర్ఎస్వీ పంజా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో శ్వాసకోశ వైరల్ ఇన్ఫెక్షన్‌కు సంబంధించిన రెస్పిరేటరీ సింకీషియల్ వైరస్ (ఆర్ఎస్వీ) కేసులు పెరుగుతున్నాయి. చిన్న పిల్లల ఆసుపత్రులు, ఇతర సాధారణ ఆసుపత్రుల్లోనూ ఇలాంటి కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తుంది. ప్రస్తుతం నమోదవుతున్న శ్వాసకోశ వ్యాధుల్లో ఆర్ఎస్వీ ఒక ప్రధాన కారణంగా ఉంటోంది. చిన్న పిల్లల్లో ఎక్కువగా ఈ కేసులు నమోదవుతున్నాయి.మరీ ముఖ్యంగా రెండు వారా లుగా వైరల్ న్యుమోనియా కేసులు పెరుగుతున్నా యి. జలుబు కాస్తా న్యుమోనియాగా దారితీస్తుంది. దమ్ము కూడా వస్తుంది. 5 ఏళ్లలోపు... 60 ఏళ్లు పైబడిన లేదా దీర్ఘకాలిక జబ్బులున్న వారిపై దీని ప్రభావం ఎక్కువగా కనబడుతోంది. ఇతర వయసువారిపైనా ప్రతాపం చూపిస్తోంది. జ్వరం, జలుబు, కఫంతో కూడిన తీవ్రమైన దగ్గు, నిమ్ము, బలహీనత రెండు వారాల వరకు ఉంటుంది.

చిన్న పిల్లల్లో ఐసీయూకు వెళ్లాల్సిన పరిస్థితి కూడా వస్తుంది. దగ్గు వచ్చిన మొదట్లోనే అప్రమత్తం కావాలని, చిన్నపిల్లలు మూడు నాలుగు రోజుల తర్వాత అది నిమ్ము దశకు చేరుకుంటుందని డాక్టర్లు చెబుతున్నారు. ఆర్ఎస్వీలో ఏ, బీ అనే రెండు రకాలున్నాయి. ఇప్పటివరకు ఇండియా 587 ఏ రకం వైరస్, 344 బీ రకం వైరస్‌లను ప్రపంచ ఆరోగ్య సంస్థ విశ్లేషించింది.

**ఏడాదికి సగటున దేశంలో 3.31 కోట్ల చిన్నారులపై వైరస్ పంజా...**

ప్రతీ ఏడాది భారత్‌లో సగటున 3.31 కోట్ల మంది చిన్నారులు ఆర్ఎస్వీ బారిన పడుతున్నారు. వారిలో 10 శాతం మంది ఆసుపత్రుల పాలవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. ఏడాదికి ఈ వైరస్ వల్ల దేశంలో 59,600 మంది చనిపోతున్నారు.రెండేళ్లు నిండిన ప్రతి చిన్నారి ఒక్కసారైనా ఈ వైరస్ బారినపడతారు. ఈ సంవత్సరం దాని ప్రభావం మరింత పెరిగింది. ఐదు వారాల క్రితం వరకు ఈ వైరస్ పాజిటివిటీ రేటు 5 శాతంలోపుగా ఉంటే, ప్రస్తుతం 10 శాతంగా ఉందని కేంద్రం తెలిపింది.



పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు

## కనువిందు చేసిన సూపర్ బ్లూ మూన్..

- ఒకే నెలలో రెండోసారి కనిపించే సూపర్ బ్లూమూన్
- ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 30, 31 తేదీల్లో బ్లూమూన్‌గా చంద్రుడు
- భారత్‌లో రేపు ఉదయం 7 గంటలకు గరిష్ఠస్థాయికి బ్లూమూన్

వివరాలు 2లో..



## భూములు అమ్మితేనే బతుకు!

- మద్యం పారితేనే ఉద్యోగులకు జీతాలు
- రోజువారీ ఖర్చులకూ నిధుల్లేని దుస్థితి
- ఓ చేతిలో ఆసరా పింఛను..
- మరో చేతిలో బీరు, బ్రాందీ!
- 'ఉల్టా చోర్ కొత్వాల్‌కో డాంటే'
- అన్నట్లుగా ముఖ్యమంత్రి కేసీఆర్
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శ
- పార్టీలోకి చెన్నమనేని వికాస దంపతులు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ముఖ్యమంత్రి కేసీఆర్ తీరు 'ఉల్టా చోర్ కొత్వాల్‌కో డాంటే' అన్నట్లుగా ఉందని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. రోజువారీ ఖర్చులకు భూములు అమ్మితే తప్ప నడవని దుస్థితిలో ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. మద్యం అమ్మితేగానీ ఉద్యోగులకు జీతాలివ్వలేని దీన స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. వేములవాడ నియోజకవర్గానికి చెందిన డాక్టర్ చెన్నమనేని వికాసరావు, డాక్టర్ దీప దంపతులు బీజేపీలో చేరారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వారికి కిషన్‌రెడ్డి బీజేపీ కండువా కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. డాక్టర్ వికాసరావు దంపతుల రాకతో వేములవాడతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలకు గ్యాస్ ధరలపై మాట్లాడే నైతిక హక్కు లేదని, వారి తీరు గురివింద గింజ మాదిరిగా ఉందని విమర్శించారు. దేశవ్యాప్తంగా పెట్రోల్ ధరలపై వ్యాట్ తగ్గిస్తే ఇక్కడ కేసీఆర్ ఎందుకు తగ్గించలేదని ప్రశ్నించారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూములను ఇష్టానుసారం అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరు నెలల ముందే మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానించిన ఘనత కేసీఆర్ సర్కారుకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఒక చేతిలో ఆసరా పింఛను పెట్టి మరో చేతిలో బీరు, బ్రాందీ పెడుతున్న వ్యక్తి కేసీఆర్ అని దుయ్యబట్టారు. పేదలకు ఇళ్లు కట్టడానికి స్థలం లేదంటూ.. కోకాపేటలో బీఆర్ఎసకు 11 ఎకరాలు, కంటోన్మెంట్‌లో కాంగ్రెసకు 10 ఎకరాల భూమిని కేటాయించారని ఆరోపించారు. ఈ రెండు పార్టీల డీఎన్ఏ ఒక్కటేనన్నారు. రాష్ట్రంలో బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎసతో పాటు మజ్లిస్ కూడా కుటుంబ పార్టీయేనని చెప్పారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. వంశపారంపర్య రాజకీయాలకు తావు లేకుండా ప్రధాని మోదీ దేశాన్ని విశ్వగురువు స్థానంలో నిలుపుతున్నారని చెప్పారు. డాక్టర్ వికాసరావు, దీప దంపతులు రూ.కోట్ల ఆదాయాన్ని వదులుకొని ప్రజా సేవ కోసం బీజేపీలో చేరారని తెలిపారు.

ఇతర పార్టీల్లో మాత్రం రూ.వందల కోట్లు సంపాదించుకునేందుకే చేరుతుంటారని అన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ.. నమ్మిన సిద్ధాంతం కోసం పాటుపడిన కుటుంబానికి చెందిన వ్యక్తి చెన్నమనేని వికాసరావు అన్నారు. బీఆర్ఎసను అడ్డుకునే ఏకైక పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. గ్యాస్ ధరలు పెరిగాయని మొరిగిన నేతలు ఇప్పటికైనా కళ్లు తెరవాలన్నారు. పేదలపై భారం పడొద్దనే ప్రధాని మోదీ రాఖీ కానుకగా గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించారని చెప్పారు. ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ.. వికాసరావు దంపతుల చేరికతో ఉత్తర తెలంగాణలో బీజేపీ బలోపేతం అవుతుందన్నారు. బీజేపీలో చేరడం తన జీవితంలో మర్చిపోలేని రోజని వికాసరావు చెప్పారు. బీజేపీతో తనకు విడదీయరాని బంధం ఉందని, ఎందరో అతిరథ మహారథులను చాలా దగ్గరి నుంచి చూసిన వ్యక్తినని తెలిపారు. 15 ఏళ్లకు పైగా వైద్య వృత్తిలో ఉన్నామని.. ఇకపై రాజకీయంగా ప్రజలకు సేవ చేస్తామని చెప్పారు.

## మెగా డీఎస్సీ కాదు... దగా డీఎస్సీ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్ర ప్ర భుత్వం ప్రకటించింది మెగా డీఎస్సీ కాదని, నిరుద్యోగులను దగా చేసే డీఎస్సీ అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వి ద్యా శాఖ గణాంకాల ప్రకారం 21 వేల టీచర్ పోస్టు లు ఖాళీగా ఉన్నాయని, సీఎం మాటల ప్రకారమే 13 వేల పోస్టులు భర్తీ చేయాలని, కానీ

వివరాలు 2లో..






# డిజైన్ బేస్....రాఖీ మాస్.....





- సకల విధాల రాఖీ మస్త్.
- వివిధ రకాల డిజైన్లు గల్లీలో వెలసిన రాఖీ దుకాణాలు.
- రాఖీ దుకాణాల వద్ద భారులు తీరిన మహిళలు.
- అన్నా చెల్లెల అనుబంధం రాఖీ తోనే సాధ్యం.
- గల్లీలో అధిక ధరలతో రాఖీ దుకాణాలు.

. కుత్బుల్లాపూర్ ఆగష్టు-31).

అన్న చెల్లెల అనుబంధ దినంగా ప్రతి ఒక్కరం నిర్వహించుకునే పండుగ రాఖీ పండుగ. రాఖీ పండుగ అంటే ఎన్నో విధాలుగా కుల.మతాలకు అతీతంగా భిన్నాలకు అతీతంగా నిర్వహించుకునే ఈ పండుగ ప్రతి ఏడు ఆడపడుచులకు అన్నాతమ్ములను గుర్తుచేసే పండుగగా రక్షాబంధన్ రాఖీ పండుగ అని హిందూ సంప్రదాయంలో నిర్వహించుకుంటాం. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రాఖీ పండుగ నిర్వహించడానికి వ్యాపారస్తులు తమదైన శైలిలోని దుకాణాలను ఏర్పాటు చేశారు.ఎన్నో హంగులతోటి ఎన్నో రకాల డిజైన్లతోటి రాఖీలను ఇప్పటికే మార్కెట్లో ఉంచారు. హైదరాబాదులోని ప్రఖ్యాతి పేరుగాంచిన చార్మినార్ లో సహా గల్లీ గల్లీలలో రాఖీ దుకాణాలు వెలిశాయి. కేవలం ఒక్కరోజు మాత్రమే నిర్వహించుకునే రాఖీ పండుగ కావడంతో అర్ధరాత్రి వరకు కూడా అనుమతులతో సహా విక్రయ దారులకు వ్యాపారవేత్తలు రాఖీలను అమ్మడం జరుగుతుంది.విద్యుత్ కాంతులతోటి దగదగా మెరిసే డిజైన్లతోటి రాఖీలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జీడిమెట్ల విలేజ్ లో ఏర్పాటుచేసిన దుకాణాలలో మహిళలు సందడి చేశారు. మార్వాడి సోదరులు ఏర్పాటు చేసిన రాఖీల దుకాణాలలో విద్యుత్ కాంతులతో దుకాణాలు మెరిసాయి. ఎన్నో రకాల డిజైన్లతో ప్రజలకు అందించినటువంటి రాఖీలను చూసి ప్రతి ఒక్కరు సంతోషం వ్యక్తం చేశారు. మహిళా మణులు వారి కంటికి కనిపించిన రాఖీలను కొనుక్కొని సోదర భావంతో అన్నదమ్ములకు ప్రత్యేకత నిలిచిన రాఖీ పండుగను ఘనంగా నిర్వహించాలని ప్రతి ఒక్కరూ రాఖీలను స్వీకరించారు. కేవలం ఒక్కరోజు సమయం ఉండడంతో రాఖీల దుకాణాల వద్ద మహిళలు భారులు తీరారు.

# దేశమంతటా కర్ణాటక హామీలు

- మొదటి పేజి తరువాయి

ప్రతి గృహిణికి నెలకు రూ.2వేలు అందించే గృహలక్ష్మి పథకాన్ని బుధవారం మైసూరులో ప్రారంభించారు. ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారీగా హాజరైన మహిళలను ఉద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. కర్ణాటకలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇప్పుడు నెరవేరుస్తున్నామని తెలిపారు. మహిళలకు శక్తి గ్యారెంటీ పేరిట ఉచిత బస్సు ప్రయాణం, అన్నభాగ్య ద్వారా అదనంగా 5 కిలోల బియ్యం, గృహజ్యోతి ద్వారా 200 యూ నిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. నిత్యావసరాల ధరల పెంపుతో సామాన్యులకు జీవనం కష్టమైందనీ, గ్యారెంటీ పథకాల అమలుతో వెసులుబాటు కలుగుతోందని తెలిపారు. గృహలక్ష్మి దేశంలోనే అతిపెద్ద పథకమనీ, విదేశాల్లోనూ దీనిపై చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. సీఎం సిద్దరామయ్య మాట్లాడుతూ.. కర్ణాటకలో 1.24 కోట్ల మంది అర్హులు ఉన్నారనీ, వీరిలో 1.11 కోట్లమంది దరఖాస్తు చేసుకున్నారని, వీరందరి ఖాతాలకు రూ.2వేలు జమ చేస్తామని చెప్పారు. గ్యారెంటీల ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా రూ.56వేల కోట్ల భారం పడనుందని తెలిపారు. ఐదో గ్యారెంటీ యువనిధి డిసెంబరులోగానీ, జనవరిలోగానీ ప్రారంభిస్తామన్నారు. కాగా ప్రతిపక్ష బీజేపీ ఎమ్మెల్యే ఎస్‌టీ సోమశేఖర్ సొంత నియోజకవర్గం బెంగళూరులోని యశ్వంతపురలో గృహలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారు.

# మెగా డీఎస్సీ కాదు... దగా డీఎస్సీ

- మొదటి పేజి తరువాయి

నోటిఫికేషన్లు ఇచ్చేది మాత్రం 5 వేల పోస్టులకేనా అని ట్విట్టర్ వేదికగా ఆయన బుధవారం ప్రశ్నించారు. ఇది మెగా డీఎస్సీ కాదని, ఎన్నికల కోసం కేసీఆర్ దగా డీఎస్సీ అని ట్వీట్ చేసిన రేవంత్.. మెగా డీఎస్సీ కోసం నిరుద్యోగులు చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించారు.

**'కారు' కూతలు రావు**

తమ చిహ్నం చేతి గుర్తు అని, చేసి చూపించడమే తమ నైజమని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చి న ప్రధాన హామీల్లో ఒకటైన గృహలక్ష్మి పథకం ప్రా రంభం సందర్భంగా ఆయన బుధవారం ట్వీట్ చే శారు. 'ఇచ్చిన మాట ప్రకారమే, అధికారంలోకి వ చ్చిన 100 రోజుల్లోనే, కర్ణాటక ప్రజలకిచ్చిన 5 హా మీల్లో నాలుగింటిని నెరవేర్చి చరిత్ర సృష్టించాం.

'కారు'కూతలు రావు... 'జూటా'మాటలు లేవు, వస్తున్నాం తెలంగాణలోనూ .. అమలు చేస్తున్నాం ఇచ్చిన హామీలను.. మోసుకొస్తున్నాం చిరునవ్వులను'అని తన ట్విట్టర్ పోస్టులో పేర్కొన్నారు. వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.200 తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ట్విట్టర్ వేదికగా రేవంత్‌రెడ్డి స్పందించారు.

'ఒక గజదొంగ దారిదోపిడీ చేసి సర్వం దోచుకున్న తర్వాత దారి ఖర్చుల కోసం రూ.200 ఉంచుకోవాలని ఇచ్చినట్టుగా కేంద్ర ప్రభుత్వ వైఖరి ఉంది.

ఇన్నాళ్లూ పేద, మధ్య త రగతి ప్రజలను ఇబ్బందులపాలు చేసి తీరా ఇప్పు డు గ్యాస్ ధర తగ్గించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. కాగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# కనువిందు చేసిన సూపర్ బ్లూ మూన్..

హైదరాబాద్ : ఆకాశంలో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఒకే నెలలో రెండోసారి కనిపించే సూపర్ బ్లూమూన్ పరిణామం చోటు చేసుకుంది. అగస్ట్‌లో రెండు పౌర్ణమిలు రావడంతో రెండో పౌర్ణమి రోజు పెద్దగా కనిపించే చంద్రుడిని సూపర్ బ్లూమూన్ అంటారు. ఆగస్టు 1న తొలి పౌర్ణమి వచ్చింది. ఈ రోజు బుధవారం రెండో పౌర్ణమి. ఈ రోజు పెద్దగా కనిపించే చంద్రుడే బ్లూ మూన్. ప్రపంచవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో సమయాలకు అనుగుణంగా ఆగస్టు 30 లేదా 31 తేదీలలో చంద్రుడు బ్లూమూన్‌గా కనిపిస్తాడు. భారత్‌లో ఆగస్టు 30 రాత్రి తొమ్మిదిన్నర గంటలకు సూపర్ మూన్ ఆవిష్కృతమైంది. అయితే సూపర్ బ్లూమూన్ మాత్రం ఆగస్టు 31న ఉదయం ఏడు గంటలకు గరిష్టస్థాయికి చేరుతుంది. పౌర్ణమి సమయంలో చందమామ భూమికి దగ్గర గా రావడాన్ని సూపర్ మూన్‌గా చెబుతారు. సాధారణ పౌర్ణమి రోజుల కంటే సూపర్ మూన్ సమయంలో చంద్రుడు మరింత ప్రకాశవంతంగా కనిపిస్తాడు. చంద్రుడు సాధారణ పరిమాణం కంటే ఏడు శాతం పెద్దగా, పదహారు శాతం ప్రకాశవంతంగా కనిపిస్తాడు. అయితే బ్లూమూన్ అన్నంత మాత్రాన మరీ నీలి రంగులో కనిపించదు. గతంలో 1940లో, ఆ తర్వాత 2018లో బ్లూమూన్ కనిపించింది. ఇప్పుడు మరలా కనిపిం చిన ఈ సూపర్ బ్లూమూన్ మళ్లీ 2037లో కనిపించనుంది.

# బాన్సువాడ అభివృద్ధికి రూ.600 కోట్ల నిధులు తెచ్చా.. పోచారం



ాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.600 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధులను తీసుకువచ్చానని, నియోజకవర్గంలోని ప్రజలు ఏ పని చెప్పినా ఆ పనికి నిధులు కేటాయించాలని, రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేసి తమ ఓటును వినియోగించుకోవాలని సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రజలను కోరారు. నిజామాబాద్ జిల్లా రుద్రూరు మండలం అక్బర్ నగర్ గ్రామాన్ని సభాపతి సందర్శించగా.. గ్రామస్తులు మంగళ హారతులతో ఘన స్వాగతం గ్రామంలో రూ.రెండున్నర కోట్లతో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలను సభాపతి చేపట్టారు.అనంతరం సంస్కార్ ప్రకృతి ఆశ్రమంలో రూ.50 లక్షల నిధులతో నిర్మించిన యోగశాలను మంతెన సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై సభాపతి మాట్లాడుతూద రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో బాన్సువాడ నియోజకవర్గానికి మంజూరైన రూ.600 కోట్ల స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ నిధులతో ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన పనులను చేపట్టామని సభాపతి స్పష్టం చేశారు. తాను 1994 లో మొదటిసారి %మీూా% అయినప్పుడు బాన్సువాడ నియోజకవర్గంలో కేవలం ఒక్కటే జూనియర్ కాలేజీ ఉండేది. ప్రస్తుతం నియోజకవర్గంలో 31 కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రేమతో మన బాన్సువాడ నియోజకవర్గానికి 11,000 డబుల్ బెడ్ రూం ఇళ్ళను మంజూరు చేశారన్నారు. 4000 ఇళ్ళను కాంట్రాక్టర్లు నిర్మిస్తే మిగితా 7000 ఇళ్ళు లబ్ధిదారులు స్వంతంగా నిర్మించుకుంటున్నారని ప్రజలకు వివరించారు. ఇంకా ఎవరైనా పేదలు మిగిలితే గృహలక్ష్మి పథకంలో వారికి ఇంటిని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.తక్కువ ఖర్చుతో రోగులకు అద్భుతమైన ప్రకృతి వైద్యాన్ని అందిస్తున్న సంస్కార్ ఆశ్రమ పనితీరును వ్యవస్థాపకులు మంతెన ను సభాపతి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, నాగేశ్వరరావు, మున్ని, జిల్లా పరిషత్ సభ్యులు గంగారం, నాయకులు ప్రసాద్, రామా గౌడ్, యువ నాయకులు కన్నె రవి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి జంప్ అవుతున్నారనే వార్తలపై వివేక్ స్పందన

**సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మొద్దన్న వివేక్**

**కాంగ్రెస్ నేతలతో తాను టచ్ లో లేనని వ్యాఖ్య**

**తాను యూఎస్ లో ఉన్నప్పుడు కూడా ఇలాంటి వార్తలే వచ్చాయని మండిపాటు**



బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి పార్టీని వీడుతున్నట్టు కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ నేతలతో ఆయన టచ్ లో ఉన్నారని, త్వరలోనే ఆ పార్టీలో చేరుతారనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వివేక్ స్పందిస్తూ... ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని చెప్పారు. సోషల్ మీడియాలో వస్తున్న ఈ వార్తలను ఖండిస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ నాయకులతో తాను టచ్ లో లేనని చెప్పారు. ఇటీవల తాను యూఎస్ లో ఉన్నప్పుడు కూడా ఇలాంటి వార్తలు చక్కర్లు కొట్టాయని చెప్పారు. ఇలాంటి పుకార్లను నమ్మవద్దని ప్రజలను కోరారు. రెండు రోజులుగా తాను పూణేలో ఉన్నానని తెలిపారు.

## కర్ణాటక హామీల గురించి మాట్లాడిన తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**ఇచ్చిన మాట ప్రకారం కర్ణాటకలో 100 రోజుల్లో హామీలు నెరవేర్చామన్న రేవంత్**

**తమకు కారుకూతలు రావని, జూటా మాటలు లేవన్న టీపీసీసీ చీఫ్**

**తెలంగాణలోను అధికారంలోకి వస్తామని రేవంత్ ధీమా**



కర్ణాటకలో ఇచ్చిన హామీలు నెరవేర్చామంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఈ మేరకు బుధవారం సోషల్ మీడియా అనుసంధాన వేదిక ఎక్స్ (ట్విట్టర్)లో ట్వీట్ చేస్తూ... చేతి గుర్తు మా చిహ్నం... చేసి చూపించడమే మా నైజమంటూ ట్వీట్‌ను ప్రారంభించారు. ఇచ్చిన మాట ప్రకారమే.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే కర్ణాటక ప్రజలకు ఇచ్చిన 5 హామీల్లో నాలుగింటిని నెరవేర్చి చరిత్ర సృష్టించామని పేర్కొన్నారు. తమకు 'కారు'కూతలు రావని, జూటా మాటలు లేవన్నారు. మా మాట శిలాశాసనం.. మా బాట ప్రజా సంక్షేమం.. అంటూ తెలంగాణలోను అధికారంలోకి వస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక మేం ఇచ్చిన హామీలను అమలు చేస్తామని, మీ మోముపై చిరునవ్వులు మోసుకొస్తామన్నారు. జై కాంగ్రెస్... జై తెలంగాణ అంటూ ట్వీట్ ముగించారు. మరో ట్వీట్‌లో రేవంత్ డీఎస్సీపై స్పందించారు. విద్యాశాఖ గణాంకాల ప్రకారం 21 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, కానీ సీఎం మాటల ప్రకారం ఖాళీలు 13వేలు మాత్రమేనని, అందులోను నోటిఫికేషన్లు 5వేల పోస్టులకు మాత్రమే ఇస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మెగా డీఎస్సీ కాదని, ఎన్నికల కోసం కేసీఆర్ ప్రకటించిన దగా డీఎస్సీ అన్నారు.

## గుండెపోటుతో రోడ్డుపై పడిపోయిన వ్యక్తికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ కమిషనర్

**బేగంపేటలో గుండెపోటుతో రోడ్డుపై పడిపోయిన గుర్తు తెలియని వ్యక్తి**

**వెంటనే సీపీఆర్ చేసిన ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి**


**ఆ తర్వాత అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రికి తరలింపు**

**ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్‌పై ప్రశంసల వెల్లువ**



బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వద్ద ఓ వ్యక్తి కిందపడిపోగా నార్త్ జోన్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, ట్రాఫిక్ కానిస్టేబుల్ బాలయోగి తదితరులు ఆయనకు సీపీఆర్ చేసి కాపాడారు. ఆ తర్వాత వెంటనే ఆసుపత్రికి తరలించారు. అతని ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉంది. బుధవారం బేగంపేటలో ఓ వ్యక్తి నడుచుకుంటూ వెళ్తున్నాడు. అతనికి గుండెపోటు రావడంతో రోడ్డు మీద పడిపోయాడు. అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ అధికారి మధుసూదన్ రెడ్డి అతనిని గమనించి సీపీఆర్ చేశారు. ఆయనకు ట్రాఫిక్ కానిస్టేబుల్ సహాయం చేశారు. ఆ తర్వాత బాధితుడిని అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## ఆదిత్య ఎల్ 1 కౌంట్ డౌన్ : రెడీ టూ లాంచ్




సూర్యుడిపై పరిశోధనలకు సిద్ధమవుతోన్న ఆదిత్య ఎల్ 1 ప్రయోగానికి సిద్ధమయ్యింది. ఈ ప్రయోగానికి ఇస్రో అధికారులు రిహార్సల్స్ కూడా పూర్తి చేశారు. PSLV-C57 ఆదిత్య L1 మిషన్ ప్రయోగానికి సన్నాహాలు జరుగుతున్నాయని... లాంచ్ రిహార్సల్ - వెహికల్ అంతర్గత తనిఖీలు పూర్తయ్యాయని ఇస్రో ట్విట్టర్లో పోస్ట్ చేసింది. ఆదిత్య-ఎల్1 మిషన్ సూర్యుని అధ్యయనం చేసే లక్ష్యంతో ప్రారంభించబడిన భారతదేశపు మొట్టమొదటి సోలార్ మిషన్. ఆదిత్య ఎల్ 1 మిషన్ ను 2023, సెప్టెంబర్ 2వ తేదీ ఉదయం 11 గంటల 50 నిమిషాలకు.. ఆంధ్రప్రదేశ్ శ్రీహరి కోట నుంచి ప్రయోగించనుంది ఇస్రో. పీఎస్ఎల్వీ సీ57 రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్ 1 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపించనున్నారు శాస్త్రవేత్తలు.సూర్యుడి గురించి పరిశోధనలు చేయడానికి ఆదిత్య L1 భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాంగ్రేజ్ పాయింట్-1 వద్ద కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. దీని ద్వార గ్రహణాలతో సంబంధం లేకుండా సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఉపయోగపడుతుంది.

# తనిఖీలు మరచిన ఫుడ్ సేఫ్టీ అధికారులు. .

ప్రభుత్వ వేతనం తీసుకుంటూ మత్తు నిద్రలో ఫుడ్ డిపార్ట్మెంట్ అధికారులు. .
ఇష్టరాజంగా గడువు తిరిన ఆహార పదార్థాలను విక్రాయిస్తున్న స్వీట్ షాప్, బేకారి ల యాజమాన్యం. .
ఇదేంటని ప్రశ్నిస్తే బెదిరింపులకు గురి చేస్తున్న దుకాణ దారులు. .
తక్షణమే చర్యలు చేపట్టాలని స్థానికులు. .

**జవహర్ నగర్,ఆగస్టు30,(శుభ తెలంగాణ)**భానుడి బాగా బాగాకు దాహర్తిని తిరుచుకునేందుకు వెళితే గడువు తిరిన చల్లని పనియాలను అమ్ముతూ వినియోగదరులపై షాప్ యాజమాన్యం దురుసుగా ప్రవర్తిస్తూన్నా ,బెదిరింపులకు గురి చేస్తున్న సంఘటన బుధవారం జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా కాప్రా మండలంలోని జవహర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ స్వీట్ హౌస్ లో అదే ప్రాంతానికి చెందిన నలుగురు యువకులు భానుడి వేడికి దాహం తీర్చుకునేందుకు వెళ్లరు. షాప్ లో ఉన్న యజమానికి ఒక ఆఫ్ లీటర్ స్ప్రైట్ ను ఆర్డర్ చేసుకున్నారు. ఆ నలుగురు యువకులు చెరో సిప్ తాగారు. తగిన తర్వాత కొద్దిగా తేడాగా అనిపించడంతో బాటిల్ పైన ఉన్న చివరి గడువును ను పరిశీలించారు.ఆ గడువు నాలుగు నెలల క్రితం ముగించడంతో ఆగ్రహం చెందిన యువకులు షాప్ యజమానిని ప్రశ్నించారు. ఇలా గడువు ముగిసిన పద్దరదలను అమ్మడం సరికాదని షాప్ యజమానిని అడగడంతో ఎటకారంగా ఇస్తూ నేను తయారు చేశానా, తాగితే తాగండి లేకపోతే వెళ్ళండి నా ఇష్ట వచ్చినట్టు అమ్ముకుంట అంటూ దురుసు ప్రవర్తనతో సమాధానం ఇచ్చాడు. దీంతో ఆ యువకులు మేడ్చల్ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులకు పిర్యాదు చేయడం జరిగింది. ఫుడ్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రభుత్వం నుండి ప్రతి నెల వేతనం తీసుకుంటూ మత్తు నిద్రలో ఉంటూ ఇలాంటి స్వీట్ షాప్ లు, బేకారి లాలో తనిఖీలు మరిచారు కాబట్టే యాదేచ్ఛగా గడువు తెరిన వస్తువులను, నాసిరకం వస్తువులతో తిను బండరాలను తయారు చేస్తూ అమాయక ప్రజలకు విక్రయస్తూ ప్రజల ఆరోగ్యం తో ఆడుకుంటున్నారని తీవ్ర ఆగ్రహం.వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.




# ప్రభుత్వ కార్యాలయం ముందే మురికిమయం....

- స్పందించే అధికారులు లేరా..
- ఆ కార్యాలయం నుంచి వెళ్ళుటకు ప్రజలకు తీవ్ర ఇక్కట్లు...



**బేస్తవారిపేట శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది. ప్రజలకు అధికారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితి నెలకొంది.అయినప్పటికీ పట్టించుకుని మరమత్తులు చేపించే అధికారులు కరువయ్యారు. ఎన్నో మార్లు పత్రికల్లో వచ్చినప్పటికీ స్పందించి ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు అక్కడ కనిపించుటలేదు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అనేక శాఖలకు సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు కలవు. అయితే ప్రతి అధికారి అదే దారి గుండా వెళ్లాల్సినపట్టికి అధికారులు దాటుకుని వెళ్తున్నారే కానీ మరమత్తులు చేపించాలనే ధ్యాస వారిలో రాదేమో అని ప్రజలు అనుకుంటున్నారు.ప్రభుత్వ కార్యాలయానికి ప్రజలు సమస్యలు చెప్పుకొనుటకు వస్తారు కానీ అక్కడే సమస్య కనపడితే మరి ఎవరికి చెప్పుకోవాలి అని ప్రజలు అనుకుంటున్నారు. కనుక త్వరితగిన అధికారులు స్పందించి ఆ రోడ్డు మార్గం మరమత్తులు చేపించాలని ప్రజలు కోరుతున్నారు.

# NCC A CERTIFICATES



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణపవరం నందు రెండు సంవత్సరాలు కంప్లీట్ చేసి పరీక్షలు రాసి ఉత్తీర్ణత పొందిన 30 మంది విద్యార్థులకు %చీజజ% సర్టిఫికెట్ల ప్రధాన ఉత్సవం జరిగినది ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆర్మీ వింగ్ (25) ఏ బిఎన్ ఎన్ సి సి గుంటూరు నుండి సుబేదార్ సెంధిల్ కుమార్ హవల్దార్ హరికృష్ణ హాజరైనారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కృష్ణా నాయక్ మాట్లాడుతూ ఉన్నత విద్యలో త్రిబుల్ ఐటీలలో ఎంబీబీఎస్ లలో %చీజజ% కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని ఎన్సిసి ఏఎన్ఓ ఎస్.కె ఎండి రసూల్ నిర్వహించి ఆర్మీ అధికారులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అధిక ధరలను నియంత్రించాలని, పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలని,

గిరిజన కాలనీలలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఉలవపాడు లో సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి



**కందుకూరు శుభ తెలంగాణ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఈరోజు ఉలవపాడు మండల కేంద్రంలోని వరిగచేను సంఘంలో, సింగరాయకొండ బస్టాండ్ లో సిపిఎం కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శి జీవీబీకుమార్ మాట్లాడుతూ అధిక ధరలు అడ్డగోలుగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని పేద ప్రజలు మధ్యతరగతి ప్రజలు ధరలను భారాన్ని మోయలేని విధంగా ఉన్నాయని గ్యాస్ సిలిండర్ పెట్రోల్ డీజిల్ ధరలు నిత్యవసర వస్తువు ధరలు అమాంతంగా తిరుగుతున్నాయని, రోజువారి కూలి పనులకు వెళ్ళి రెక్కలు అరిగేలా కష్టం చేసిన ఇల్లు కడవడం లేదని గిరిజనులు సమరభేరి బృందం నాయకులకు తెలిపారని పేర్కొన్నారు. ధరలను అదుపు చేయాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడా వ్యాపారులకు కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్నాయని ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఆచరణలో రెండున్నర లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేని దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ ల వలన ఉద్యోగులకు, కార్మికులకు భద్రత లేకుండా పోయిందన్నారు. దేశ జనాభాలో 35 సంవత్సరాలు గా వయసు ఉన్న యువతకు యువత డిగ్రీలు పీజీలు పూర్తి చేసి ఉపాధి, ఉద్యోగాలు లేక రోడ్లమీద తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. మండల కేంద్రంలో నివాసముండే చోట అన్ని రకాల సౌకర్యాలు సదుపాయాలు ఉంటే, గిరిజనులు నివాసముండే వరిగచేను సంఘం లాంటి కాలనీలలో సైడ్ కాలువలు నేటికి నిర్మించలేదని కరెంటు తీగలు ఇండ్లపైన వ్రేలాడుతూ ఉండటంతో భయంతో జీవించాల్సి వస్తుందని తక్షణమే ఎలక్ట్రిసిటీ అధికారులు కరెంటు తీగలను ఇండ్లమీద వ్రేలాడకుండా సరిచేయాలని డ్రైనేజీ నీళ్లు నిల్వ ఉండకుండా నేషనల్ హైవే పక్కనే శాశ్వతమైన డ్రైనేజీ కాల్వ ను నిర్మించాలని డిమాండ్ చేశారు .ఈ సమస్యల పైన సెప్టెంబర్ 4న తహసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించినున్నట్లు కుమార్ తెలిపారు. ఈ సమరబేరి కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్.డి గౌస్ బాషా,కే. శేషమ్మ,ఎస్. డి. జహీర్, దేవరకొండ.కోటేశ్వరరావు, ఎస్.కె సుల్తాన్ ,కొమరగిరి వెంకాయమ్మ, పొట్లూరి కోటేశ్వరరావు, కే రామ్మూర్తి,కె. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం.....జాతీయ లోక్ అదాలత్ వాలు పోస్టర్లు న్యాయ మూర్తులు సమక్షంలో విడుదల..

పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మధుసూదన్ రావు..




**మేడ్చల్ జిల్లా,ఆగస్టు30 (శుభ తెలంగాణ)**సెప్టెంబర్ 09న జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి ఆర్ మధుసూదన్ రావు,సీనియర్ సివిల్ జడ్జి,సెక్రటరీ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ డి.కిరణ్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా జాతీయ లోక్ అదాలత్ వాలు పోస్టర్లను విడుదల చేశారు.సివిల్,క్రిమినల్ కేసులు మోటారు ప్రమాద కేసులు,కుటుంబ వివాహ,బ్యాంకు రికవరీ,ఎక్సైజ్,కార్మిక తగాదా,చెక్ బౌన్స్,మున్సిపల్ కేసులతో పాటు ప్రజా ఉపయోగ కేసులు టెలిఫోన్,పోస్టల్ వంటి తదితర కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకుని పెండింగ్ లో ఉన్న వాటిని రాజీకుదుర్చుకునే అవకాశాన్ని జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోట రామచంద్రా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాయి రంజిత, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది,రాచకొండ పరిధి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీరుస్తోన్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్లు

**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ల సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. స్థానిక గడియార స్తంభం సెంటర్, ఎన్ఆర్టీ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ల ద్వారా నిత్యం ఎంతోమంది నిరుపేదలు, యాచకులు, కార్మికులు ఆకలి తీర్చుకుంటున్నారు. బుధవారం రెండు అన్న క్యాంటీన్ల ద్వారా 945 మందికి భోజన సదుపాయం కల్పించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సేవలు అందిస్తున్నారు. బుధవారం రెండు అన్న క్యాంటీన్ల వద్ద




తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్ శంకర్ సింగ్, తదితరులు సేవలు అందించారు.

# జాతీయ సేవా రత్న పురస్కారగ్రహీతకు సన్మానం



**గిద్దలూరు శుభ తెలంగాణ :**యువ ప్రగతి పథం సంస్థ ఆధ్వర్యంలో గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని సంజీవని అనాధ వృద్ధాశ్రమం చైర్మన్ ఓ. రాజశేఖర్ కి గుంటూరు జిల్లాలోని అఖిల భారత సేవా సంఘం కేబీఆర్ ఫౌండేషన్ ఐదో వార్షికోత్సవం సందర్భంగా జాతీయ సేవా రత్న పురస్కారాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొడవ గంటి బాలరాజు అందజేశారు.ఈ సందర్భం గా ఓ.రాజశేఖర్ రావును యువ ప్రగతి పథం సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగినది .ఈ సందర్భంగా అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ ఇలాంటి సేవా అవార్డ్స్ మరి ఎన్నో స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువ ప్రగతి పదం సంస్థ సభ్యులు పాల్గొన్నారు

# రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి కి రాఖీ కట్టిన మంత్రి వర్యులు విడుదల రజిని

**పల్నాడు జిల్లా శుభ తెలంగాణ :**రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాఖీ కట్టిన రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీమతి విడదల రజిని



# దత్త సాయి కి రాఖీ సమర్పణ పూజ- విజయవాడ కనకదుర్గ అమ్మవారి జాకెట్ ముక్క పసుపు కుంకుమ భక్తులకు పంపిణీ



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**చిలకలూరిపేట సుబ్బయ్య తోటలో శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వేంచేసియున్న శ్రీ దత్త సాయి సన్నిధిలో ఈరోజు శ్రావణ పౌర్ణమి రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శిరిడీ సాయినాధునికి మహిళా మాత లు మహిళా భక్తులు వందల మంది పాల్గొని రాఖిని బాబా గారికి సమర్పించి బాబా గారి చేతికి స్వయంగా కట్టినారు ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం నిరాటంగా జరుగుతా ఉన్నది. ఈ సంవత్సరం కూడా మహిళా భక్తులు విచ్చేసి బాబా గారిని తమ సోదరుడిగా భావించి బాబా కి రాఖీ సమర్పణ చేసి విష్ణు సహస్రనామ పారాయణం లలితా సహస్రనామ పారాయణం జరిపి బాబా నామంతో బాబాకి రాఖీ సమర్పణ పూజలు చేసినారు ఈ కార్యక్రమంలో పలువురు మహిళా భక్తులు పాల్గొని బాబా మంత్ర పారాయణ కూడా చేసి ఉన్నారు ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ మాట్లాడుతూ ఏ భక్తురాలు అయితే బాబా గారికి స్వయంగా వచ్చి రాఖీ పౌర్ణమి రోజున రాఖీ సమర్పించి బాబా చేతికి ధరింప చేస్తారో ఆ భక్తురాలు యొక్క వారి కుటుంబం యొక్క యోగక్షేమాలన్నీ కూడా స్వయంగా బాబా గారే చూసుకుంటారు ఇది చాలామంది భక్తుల యొక్క అనుభవం ఎందుకంటే ప్రతి సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన భక్తులందరూ కూడా ఆయురారోగ్య భోగభాగ్యాలతో బాబా యొక్క ఆశీస్సులతో సద్గురు యొక్క అనుగ్రహంతో నిత్యము తులతూగుతున్నారు మరి ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమం చేపించడం జరిగిందని చెప్తున్నారు గురువారం ఉదయం 7 గంటల నుండి 8:30 గంటల లోపల కూడా ఈ రాఖీని బాబా గారికి సమర్పించవచ్చని రేపు గురువారం కూడా ఉదయం పూట ఎవరైనా మహిళా భక్తులు వచ్చి మరి ప్రత్యేకంగా బాబా గారికి రాఖీ సమర్పించవచ్చని తెలియజేస్తూ ఉన్నాము అలాగనే బాబా గారికి రాఖీ కట్టిన ప్రతి ఒక్క మహిళ తల్లికి విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో పూజ చేసి ఇచ్చిన జాకెట్ ముక్క పసుపు కుంకములు మరి భక్తులకి రాఖీ కట్టిన భక్తులందరికీ కూడా మరి ఉచితంగా బాబా గారి ప్రసాదంగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పావులూరు మహిళా భక్తులు పాల్గొన్నారు






**చిలకలూరిపేట శుభ తెలంగాణ :** చిలకలూరిపేట పట్టణంలోని %ఎణఖీజ% బ్యాంకు రోడ్డు నుండి అడ్డరోడ్ సెంటర్లోని రేణుక పిల్లల హాస్పిటల్ వరకు డ్రైనేజీ లో%జ%ని పూడికను (శిల్ట్ ) తీయిస్తుండగాఈ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని మరియు మున్సిపల్ సిబ్బంది పరిశీలించారు మరియు పట్నంలోని లీకులను పరిశీలించారు

# పోలీస్, అరెస్టుల రాజ్యంగా ఆంధ్రప్రదేశ్: ప్రత్తిపాటి



**శుభ తెలంగాణ :చిలకలూరిపేట ఆగస్టు 30:**సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో పోలీస్, అరెస్టుల రాజ్యం నడుస్తోందని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. సీఎం జగన్ అరాచకం.. బ్రిటీష్ రోజుల కంటే దారుణంగా ఉందని.. ఇలాంటివారికి ప్రజాస్వామ్యంలో చోటులేదని ప్రత్తిపాటి అన్నారు. సీఎం జగన్‌కు రాజ్యాంగం అంటే కనీసం గౌరవం లేదని... పౌరహక్కులను పీడించుకు తింటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైకాపా ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, విపక్షాలు ఏమైనా నిరసనల ప్రదర్శనలకు పిలుపునిచ్చినా మహాపాపమన్నట్లు– పోలీసులు ప్రతిపక్ష నేతల ఇళ్ల తలుపులు తడుతున్నారని.. గృహనిర్బంధాలు, అరెస్టులతో విరుచుకుపడుతున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణగా ఉండాల్సిన డీజీపీ ముఖ్యమంత్రిని మించిన నియంతలా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రత్తిపాటి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇసుక సత్యాగ్రహంలో భాగంగా విజయవాడ డీఎంజీ కార్యాలయం వద్ద నిరసనకు వెళ్లకుండా తెదేపా నేతలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా

● **మైనింగ్, ఇసుక, మద్యం మాఫియా చేతుల్లో ఏపీ: ప్రత్తిపాటి**

ఖండిస్తున్నట్లు చెప్పారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఇసుక మాఫియా చెలరేగి పోతున్నా కనీసం ఫిర్యాదు చేయడానికి కూడా అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జేపీ సంస్థ ముసుగులో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా తెదేపా నేతలను గృహనిర్బంధించడం అత్యంత దుర్మార్గమన్నా రు. యుద్ధానికి వచ్చినట్లుగా తెదేపా నేతల ఇళ్లను ముట్టడించి నిర్బంధిస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.
పోలీసులకు మంచీ చెడ్డా లేదని... జగన్‌కు తొత్తుల్లా పనిచేస్తూ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. మైనింగ్, ఇసుక, మద్యం మాఫియా చేతుల్లో రాష్ట్రం నలిగిపోతోందన్నారు. జగన్‌కు ఒక్క అవకాశం ఇస్తేనే సహజ వనరులు ఊడ్చేసి.. ప్రజల జీవితాల్ని రోడ్డున పడేశాడని.. ఇంకో ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్నే అమ్మేస్తాడని ప్రత్తిపాటి ఆరోపించారు. ఇసుక వు ప్రత్తిపాటి హెచ్చరించారు.

# బిజెపి నాయకులు రాష్ట్ర కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా చిన్ననాటి స్నేహితులను కలవడం జరిగింది



**చిలకలూరిపేట ఆగస్టు 30 శుభ తెలంగాణ :**నాకు మార్గదర్శకులు గురువుగారు పెద్దలు అయిన ఐపీఎస్ అధికారి సి ఆంజనేయ రెడ్డి గారిని వారింట్లో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నాను నాతోపాటు నా క్లాస్మేట్ నా చిన్ననాటి స్నేహితుడు ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రిటైర్డ్ ఐపీఎస్ టి మోహన్ రావు వారిని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు

# తగ్గించిన గ్యాస్ ధరలు



**డోర్నకల్ శుభ తెలంగాణ :**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్యాస్ సిలిండర్ ధర 200 రూపాయలు తగ్గించడం పట్ల బిజెపి డోర్నకల్ అభ్యర్థి లక్ష్మణ్ నాయక్ ఆదేశాల మేరకు బిజెపి పార్టీ మండల గిరిజన మోర్చ అధ్యక్షులు గణేష్ నాయక్ మహిళల తరపున ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.సాధారణ సిలిండర్ పై 200, ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్ ఉన్నవారికి 400 రూపాయలు తగ్గిందని తెలిపారు.బిజెపి తీసుకున్న నిర్ణయం వలన మధ్యతరగతి, పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు.

# గ్యాస్ ధర తగ్గించడం పట్ల నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు

**డోర్నకల్ ఆగస్టు 30 శుభ తెలంగాణ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్యాస్ సిలిండర్ ధర 200 రూపాయలు తగ్గించడం పట్ల బిజెపి డోర్నకల్ అభ్యర్థి లక్ష్మణ్ నాయక్ ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షులు నాగేష్ మహిళల తరపున ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.సాధారణ సిలిండర్ పై 200, ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్ ఉన్నవారికి 400 రూపాయలు తగ్గిందని తెలిపారు.బిజెపి తీసుకున్న నిర్ణయం వలన మధ్యతరగతి, పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా గ్యాస్ సిలిండర్ల పోయి పంపిణీ చేసిన ఘనత బీజేపీ పార్టీ కి దక్కుతుందని...
తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చినా వెంటనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బంగారు తెలంగాణ దూసుకుపోతుందని..అయన తెలిపారు



# కంటిచూపు సమస్య బాధితుని ఆర్థిక సాయం:బోనేని వేంకటేశ్వర్లు


● **కోమరోలు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోనేని వేంకటేశ్వర్లు**



**కొమరోలు శుభ తెలంగాణ :**కొమరోలు మండలం లోని నాగిరెడ్డిపల్లి గ్రామ వాసి ఎస్సీ కుటుంభానికి చెందిన బైళ్ల చెన్న కృష్ణయ్య కంటి చూపు సమస్యతో బాధపడుతున్న విషయం స్థానిక గ్రామస్తుడు పందన బోయిన భూపాల్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బోనేని వేంకటేశ్వర్లు దృష్టికి గత వారంలో తీసుకురాగా స్పందించిన బోనేమి వెంకటేశ్వర్లు గత వారంలో ఆపరేషన్ నిమిత్తం ఆర్థికసాయం చేస్తానని మాట ఇచ్చిన ప్రకారం నేడు రూ.10000 బాధిత కుటుంభానికి అందించారు.తదుపరి బాధిత కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బోనేని వేంకటేశ్వర్లు కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పందనబోయిన మహేష్ , కటారు బాలరాజు,, తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ జి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత.....

● **భువనగిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్.**



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన దేవరుప్పుల శంకరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం వారి కుటుంబానికి అండగా ఉన్నాను అంటూ పి ఆర్ జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ 10,000/వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీబీనగర్ పట్టణ వార్డు సభ్యులు టంటం రాఘవేందర్,సామల వేణు,గోరుకంటి నరేష్ కుమార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మ సంగం ప్రకటన కొంతమంది వ్యక్తి గత అభిప్రాయం..

## మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్లమూడి సురేష్



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. మండలంలోని కొత్తపేట గంధంపల్లి కమ్మ సంగం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది సమావేశన్ని ఉద్దేశించి వడ్లమూడి సురేష్ మాట్లాడుతూ ఖమ్మ సంగం పేరుతో తుమ్మల వెంటే మా కమ్మ సంగం ప్రయాణం అని పత్రికా ప్రకటన విడుదల చేయడం అది ఒకరు ఇద్దరి వ్యక్తిగత అభిప్రాయం తప్ప ఖమ్మ సంగానికి సంబంధం లేదని బయ్యారం మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్లమూడి సురేష్ తప్పు పట్టారు బయ్యారం మండలం కొత్తపేట –గంధంపల్లి ఖమ్మ సంగం పేరుతో కొంతమంది తుమ్మల అనుచరులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘాన్ని అబాసూపాలు చేయడం సిగ్గుచేటు అని మాజీకేంద్ర మంత్రి రేణుక చౌదరి వెంటే ఖమ్మ సంగం ఉంటుంది అని ఆమె ఖమ్మ సంఘానికి సంగం అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారు అని కొంతమంది మోసపు మాటలకు ఖమ్మ సోదరులు మోసపోవద్దని సంగం సభ్యులను భవిష్యత్తులో ఇల్లాంటి చర్యలు మానుకొని సంగం అభివృద్ధికి తొడ్పాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో కొత్తపేట – గంధంపల్లి ఖమ్మ సంగం నాయకులు, టీడీపీ జిల్లా కార్యవర్గసభ్యుడు పెంట్యాలా శ్రీనివాస్ రావు, గోగినేని సీతారామయ్య, టీడీపీ బయ్యారం మండల అధ్యక్షులు వడ్లమూడి కోటేశ్వరరావు, కడియాలవెంకట్రామ్మయ్య, బండి రామయ్య,రావురి రామచంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు యువకులు జాబ్ మేళను ఉపయోగించుకోవలెను..

● **బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో గొప్ప జాబ్ మేళ..**



**గిద్దలూరు శుభ తెలంగాణ :**సెప్టెంబర్ రెండవ తేదీ మరియు మూడవ తేదీలలో మంగళగిరి హైవే వద్ద 500 పై చిలుక కంపెనీలతో 50 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయ్య యాదవ్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ నిర్వహిస్తున్న విషయం అందరికీ విదితమే. అయితే ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం లోని అమ్మా ఫౌండేషన్ కోశాధికారి సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయ్య యాదవ్ మాట ఇచ్చాడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు అని అన్నారు. రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించే దిశగా బోడె రామచంద్ర యాదవ్ ప్రయత్నం చేయడం గొప్ప విషయం అన్నారు.తాత్కాలిక పధకాలను కాక శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలానే ఆలోచనతో 500 పైగా కంపెనీలతో మాట్లాడి 50 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తు గతంలో ఎవరు చేయలేని విధంగా ఆలోచించి నిరుద్యోగులకు మంచి ఉద్యోగ అవకాశం కల్పించడం రాష్ట్రంలోని యువతి యువకులకు చాలా ఆనందదాయకం అన్నారు.కవుక ఈ అవకాశాన్ని గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రతి యొక్క నిర్యద్యోగ యువతి యువకులు కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మనస్థాపం చెంది వివాహిత మహిళ ఆత్మహత్య..



**శుభ తెలంగాణ :**కామరెడ్డి జిల్లా పిట్లం మండలంలోని చిన్న కొడపగల్ గ్రామానికి చెందిన వివాహిత కొంగొండ అనిత 34 మంగళవారం నాడు రాత్రి 10 గంటల 30 నిమిషాలకు ఆమె భర్త భాగయ్య మద్యం సేవించి ఇంటికి రావడంతో భర్తతో ఆమె గొడవ పడింది అస్తమానం ఇలా మద్యం సేవిస్తే ఇంట్లో గడవడం ఎలా అని ప్రశ్నించింది అతను చెప్తే కూడా వింటలేడు అని మనస్తాపం చెంది అవే రోజు రాత్రి చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది పోలీసులకు కుటుంబ సభ్యులు సమాచారం ఇవ్వడంతో పిట్లం ఏఎస్ఐ లింబాద్రి అక్కడికి చేరుకుని శవాన్ని పరిశీలించారు. మృతురాలి తల్లి ఆరేడు గ్రామ నర్సింల సాయవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింబాద్రి తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

# క్రీడలు సమైక్యత స్ఫూర్తిని పెంచుతాయి

**రిటైర్డ్ PET A రాములు జాతీయ క్రీడాకారులు ఇట్టే సోమిరెడ్డి**

**తొర్రూర్ డివిజను శుభ తెలంగాణ :** క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటుగా మానసిక ఆనందాన్ని ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంపొందించుతోపాటు మనుషుల మధ్యన సమైక్యత స్ఫూర్తిని పెంపొందిస్తాయని రిటైర్డ్%ూజు% అలువాల రాములు జాతీయ క్రీడాకారులు రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు సోమిరెడ్డి అన్నారు స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో తొర్రూర్ ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యం లో హాకీ మాంత్రికుడు ధ్యాన్ చందు గారి పుట్టిన దినోత్సవం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు
ఈ సందర్భంగా తొర్రూర్ ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గౌడిశాల నగేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు రిటైర్డ్ పిఈటి %ూా% రాములుగారిని జాతీయ క్రీడాకారులు ఇట్టే సోమిరెడ్డిగారిని ఈ ప్రాంతంలో క్రీడలను ప్రోత్సహిస్తున్న దంతాలపల్లి %ూజు% ప్రవీణ్ రెడ్డిగారిని ప్రస్తుతం వాలీబాల్ అసోసియేషన్ కు వెన్నుదన్నుగా ఉంటూ ఉపాధ్యాయ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న తొర్రూర్ పీఈటి చెడుపాక ఐలయ్యగారిని చిట్యాల %ూజు% వాలీబాల్ క్రీడాకారురాలు గీత గారిని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో5%ఖ=ఖచీ% లో పాల్గొన్న దంతాలపల్లి మేడంరేణుక గారినిజి మరియు షూటింగ్ బాల్ లో జాతీయస్థాయిలో రాణిస్తున్న మధు శ్రావణ్ లను ఘనంగా సన్మానించారు
ఈ కార్యక్రమంలో పొనుగోటి సోమేశ్వరరావు డాక్టర్ విజయ్ కుమార్ వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శంకర్ కోశాధికారి ఫణీంద్ర కార్యక్రమం కో ఆర్డినేటర్ రాయి పెల్లి యాకయ్య సలహాదారులు జోగు వెంకన్న అసోసియేషన్ సభ్యులు ఉడుగుల మధు కొమ్మనబోయిన వెంకన్న రంజాన్ సంతోష్ దర్గా హుస్సేన్ రఘు రమేష్ రవికుమార్ ఉపేందర్ రెడ్డి విజయ్ సాయి మురళి మధు వెంకటరెడ్డి మురళి జాఫర్ అలీ పాల్గొన్నారు



# రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాలలో ఘనంగా రాఖీ పౌర్ణమి

**రాయికోడ్ శుభ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాలలో బుధవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు, విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కవనం పాండు, ప్రిన్సిపాల్ మొగలిగిద్ద వెంకటేశం, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.



# గ్యాస్ ధర తగ్గింపు పై హర్షం..

- మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం..



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**దేశ వ్యాప్తంగా రక్షాబంధన్ పండుగ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు వంట గ్యాస్ ధరను రూ"200/తగ్గించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తొర్రూరు లో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా తొర్రూరు అర్బన్ మండలం అధ్యక్షురాలు శ్రీమతి పల్లె రజిత మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారు రక్షాబంధన్ పండుగ కానుకగా గ్యాస్ ధరను తగ్గించారని,పేద ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించే నిర్ణయం ప్రధాని మోడీ గారి తీసుకున్నారు అని తెలిపారు.పదికోట్ల మంది ఉజ్వల యోజన లబ్దిదారులకు రూ"400/మేరకు గ్యాస్ ధరను తగ్గించడం హర్షణీయం అని తెలిపారు.33కోట్ల మంది పేద,మద్యతరగతి కుటుంబాలకు,10కోట్ల మంది ఉజ్వల యోజన లబ్దిదారులకు తీవ్ర ఆర్థిక భారం తగ్గించే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు ఈ నిర్ణయం తీసుకోవడం మహిళా లోకానికి రాఖీ పండుగ శుభ కానుక ఇచ్చినందుకు వారికి మహిళా లోకం తరుపున ధన్యవాదాలు తెలిపారు.పేదల కష్టాలు తెలిసిన వ్యక్తిగా, స్వయంగా పేదరికాన్ని అనుభవించిన వ్యక్తిగా మోడీ గారు అనునిత్యం పేదల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు.మహిళలంతా ప్రధాని నరేంద్ర మోడీ గారు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ వారికి ఎల్లవేళలా అండగా ఉండి వారు మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టేందుకు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ,సరస్వతి, నాగలక్ష్మి,కీర్తి,యమున,రజియా, వరలక్ష్మి,ఉమ,యశోద,మంజుల,రామతార, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

- విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు దిడ్డి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి మోత్కూరి వెంకటేశ్వర్లు తెలిపారు.



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నతి పేరిట కొనసాగుతున్న ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ప్రతినిధులు సందర్శించారు.
భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ....
విద్యార్థులకు చదవడం , రాయడం వచ్చేలా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.
ప్రయోగాత్మక బోధనకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో మార్పు తీసుకురావడానికి, వారి భవితకు బాటలు వేయడానికి ఉన్నతి కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ గుగులోతు రాము, హెచ్ఎం బీవీ రావు, ఉపాధ్యాయులు సుధాకరాచారి, దామోదర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి ఆశీర్వదించండి

ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**(కంగ్టి, శుభ తెలంగాణ :** ఇప్పటికి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించారు.. మూడోసారి కూడా ఆశీర్వదించి గెలిపిస్తే..నారాయణఖేడ్ నియోజకవర్గని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని తుర్కవాడగాన్ గ్రామనికి చెందిన 25 కుటుంబాలు 100 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సమక్షంలో బుధువారం బిఆర్ఎస్ లో చేరినారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పాలనలో ఏమి అభివృద్ధి జరిగిందని నేడు కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ములమూలన అభివృద్ధి జరిగిందని అన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో రాష్టం ఎంతో అభివృద్ధి సాధించిందని, నారాయణఖేడ్ ప్రాంతంతో తాను గెలిచిన తర్వాత పలు గ్రామాలకు బీటీ, డబుల్ రోడ్లు, మిషన్ భగీరథ, తాగునీరు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పథకాలతో పేదలను ఆదుకున్నామన్నారు.ప్రజా జీవితంలో ఎడళ్లు గడిపానని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు.అనంతరం 5 లక్షల రూపాయలతో మోరి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సంగీత వెంకట్ రెడ్డి,జెడ్పీటీసీ కోట లలిత ఆంజనేయులు,మండల పార్టీ అధ్యక్షుడు ఎస్కే గంగారాం, సిర్గాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రావు పాటిల్, జంగి ఎంపీటీసీ అంబాజి,గ్రామ వార్డ్ సభ్యులు దీలిప్,నాగప్ప,బీరప్ప, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు బస్వరాజ్ పాటిల్,రాజప్ప, నాయకులు సోందాస్,అభ్రహం, శిరోమణి,ముల్గే బాబు,జరప్ప,జోలె విఠల్,నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే మహిళల అభివృద్ధి సాధ్యం

- తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీతోనే తండాల అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మహిళా మండల ఉపాధ్యక్షురాలు శీలం హరిత ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన పలు వార్డుల నుండి రాంపల్లి రజిత,చెరుకు సోమలక్ష్మి, బొంత భాగ్యమా, లక్ష్మి, రామ నర్సమ్మ, సరోజన, పలువురు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు మరింత సేవలు అందించడం కోసమే అమెరికా విలాసవంతమైన జీవితాన్ని వదిలి వచ్చానని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. మంత్రి ఎర్రబెల్లిని పాలకుర్తి నుండి సాగ పంపెందుకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయినప్పటికీ నేటి వరకు గ్రామాలలో వైద్య విద్య రంగాల్లో అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తలంపుతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తే కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు తెలంగాణ పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాటలను ప్రజలు నమ్మరని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ నిరంజన్ రెడ్డి,మండల అధ్యక్షులు జక్కుల రాం రెడ్డి కమిటీ కోఆర్డినేటర్లు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, కాందాడి, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,నాయకులు చిత్తలూరు శ్రీనివాస్, బిక్షం గౌడ్ , అశోక్ రెడ్డి, మేకల కుమార్,రవి నాయక్, నరేందర్ రెడ్డి,యాకూబ్ రెడ్డి,జగన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాల సంక్షేమానికి కృషి చేస్తా



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు



**శుభ తెలంగాణ :**బేడ బుడగ జంగాల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు.
రాష్ట్ర మంత్రి దయాకర్ రావు చొరవతో తొర్రూరు లోని అన్నారం రోడ్డులో బేడ బుడగ జంగాలకు ఫంక్షన్ హాల్ నిర్మాణం నిమిత్తం ఎకరా భూమి, రూ. 1 కోటి కేటాయించారు. దానికి హర్షం వ్యక్తం చేస్తూ హనుమకొండలో మంత్రిని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,తొర్రూరు మున్సిపల్ కౌన్సిలర్లు తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా జంపన్న ల ఆధ్వర్యంలో బేడ బుడగ జంగాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. భూ కేటాయింపు, నిధుల మంజూరు కు సంబంధించిన ఉత్తర్వుల ప్రతులను మంత్రి జంగాల నాయకులకు అందజేశారు.అనంతరం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.....
బేడ బుడగ జంగాల సామాజిక వర్గానికి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యమిస్తున్నట్లు, దళిత బంధు లబ్ధిదారుల ఎంపికలోనూ వారికి సముచిత ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. తొర్రూరు మండలంలో ఎంపీపీ, మూడు కౌన్సిలర్ పదవులు బేడ బుడగ జంగాలకు కేటాయించి వారి రాజకీయ అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు. 30 ఏండ్ల కిందటే కేసీఆర్ ఎస్సీల ఉన్నతికి దళిత చైతన్య జ్యోతిని తీసుకొచ్చారని, దాని స్ఫూర్తితోనే దళితబంధుకు శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పథకం అమలుకు ఇప్పటి వరకు రూ.3,600 కోట్లు వెచ్చించి 35 వేల యూనిట్లను గ్రౌండింగ్ చేశారని చెప్పారు. ఈ ఏడాది బడ్జెట్లో పథకానికి రూ.17,700 కోట్లు కేటాయించినట్టు వివరించారు. మొత్తం రాష్ట్రంలోని సుమారు 19 లక్షల కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనున్నదని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతిని మాట్లాడుతూ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ బేడ బుడగ జంగాలకు డివిజన్ కేంద్రంలో స్థలం కేటాయించి, ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని, రాబోయే రోజుల్లో బేడ బుడగ జంగాలు మంత్రి దయాకర్ రావు వెంట ఉండి భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అల్లం అర్జున్ రాజ్, అమ్మపురం సర్పంచ్ కడెం యాకయ్య,నాయకులు కిన్నెర పాండు,చార్ల కృష్ణ,గంధం గోపాల్,తూర్పాటి నాగరాజు, పత్తి శ్రీనివాస్,పస్తం సైదులు, లింగమల్లు,కిన్నెర గురవయ్య,చిల్లా వెంకటేశ్వర్లు, సాయి ముఖేష్,శ్రీపాటి ముఖేష్, సిరిపాటి లచ్చన్న,గురువయ్య, అల్లం మస్తాన్,తులసి రామ్, మస్తాన్, రేబల్లి కృష్ణమూర్తి, వస్తం శశాంక్, శీను,కళ్యాణి నగేష్,తోట సాగర్,రూబేష్ లు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో మెలగాలి

**ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలి**
**మల్కాజిగిరి ట్రాఫిక్ సీఐ కె.శివశంకర్**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :** ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ తమ వాహనాలపై చలాన్ల పడకుండా చూసుకోవడం తో పాటు ప్రమాదాల నుండి కాపాడుకోవాలని మల్కాజిగిరి ట్రాఫిక్ సీఐ కె. శివశంకర్ అన్నారు.మంగళవారం సాయంత్రం ఈస్ట్ ఆనంద్బాగ్లోని ఆర్ ఎస్ ఫంక్షన్ హాల్లో జెడ్టీసీ, ఆనంద్బాగ్, ఓల్డ్ సఫిల్గూడ, అను టెక్స్, మల్కాజిగిరి పరిధిలోని ఆటో డ్రైవర్లకు మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు అవగానహ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ట్రాఫిక్ సీఐ కె. శివశంకర్ హాజరయ్యారు. సమావేశంలో సీఐ శివశంకర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల అందరూ ఒక క్రమశిక్షణతో మెలగాలనీ, ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసేటప్పుడు యూనిఫామ్ ధరించాలని సూచించారు.అలాగే బస్టాండ్ వద్ద కూడలి వద్ద ఆటోలు నిలిపి ఇతర వాహనదారులకు ప్రజా రవాణాకు అంతరాయం కలిగించవద్దని చెప్పడం జరిగింది.ఆటో వాళ్ళు వారిలో వారు తగుపడి న్యూసెన్స్ చేయరాదని, క్రమశిక్షణతో మెలగాలని చెప్పారు. ఆటోలలో ప్రయాణికులను కానీ విద్యార్థులు కానీ తరలించేప్పుడు డ్రైవర్ సీట్ పక్కన ఎవరిని కూర్చోబెట్టకూడదని దానివల్ల చాలా ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. రోడ్డుపైన ఆటో నడిపేటప్పుడు మూడు చక్రాల వాహనం కాబట్టి దానిని సులభంగా తిప్పడం జరుగుతుంది. కావున జిగ్ జాగ్ డ్రైవింగ్ చేయొద్దని వివరించడం జరిగింది.ప్రతి ఒక్కరూ లైసెన్సు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ తదితర అన్ని డాక్యుమెంట్లు కలిగి ఉండాలని చెప్పడం జరిగింది. ఎప్పుడైనా ఎవరైనా అనుమానాస్పద వ్యక్తుల, నేరస్తుల సమాచారం సమీప పోలీస్ స్టేషన్ కి గాని డయల్ 100 కి గాని ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. నిత్యం రోడ్డుపై ఎక్కడైనా ప్రమాదాలు సంభవించినపుడు వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వాలని,అలాగే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వీలైతే ఆ గాయపడిన వారిని రోడ్డు పక్కన కూర్చోబెట్టి కొన్ని సందర్భాల్లో స్పృహ తప్పి పడిపోయిన వారికి శ్వాస సరిగా అందని వారికి సిపిఆర్ ఎలా చేయాలో వివరించడం జరిగింది. ఆటోల్లో ప్రయాణించే మహిళలు, విద్యార్థులు ఇతర ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలి.కొన్నిసార్లు ఆటలో పడవేసుకున్న వస్తువులను పోలీసు ద్వారా వారికి అందజేసేలా చూడాలని మంచి ఆటో డ్రైవర్లుగా గుర్తింపు పొందాలని సూచించడం జరిగింది.ప్రతి ఒక్కరూ తమ ఆటోకు నెంబర్ ప్లేట్ ఉండేలా, కనిపించేలా అమర్చుకోవాలి అన్నారు.ప్రతి మనిషికి పేరు ఎలానో వాహనానికి నెంబర్ ప్లేట్ కూడా అలాగే అని చెప్పారు.ప్రతి ఆటో డ్రైవర్ కూడా ఎప్పటికప్పుడు తమ ఆరోగ్యం పైన కూడా దృష్టి సారించాలని తమ బాగుంటేనే తమ కుటుంబము తమపై ఆధారపడిన పిల్లలు బాగుంటారని కష్టించి పని చేసి క్రమశిక్షణతో పైకి రావాలని కోరడం జరిగింది.మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో కూడా ఆటో తోల వద్దని హెచ్చరించడం జరిగింది.మోటారు వాహన చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా పాల్పడినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు రామ్మోహన్, నర్సింహులు, ట్రాఫిక్ పీఎస్ సిబ్బందితో పాటు పలు యూనియన్ల ఆటో డ్రైవర్లు హాజయ్యారు.




# నాణ్యతలేని మిఠాయిలు అమ్ముతున్న దుకాణాలు





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో నాణ్యతలేని మిఠాయిలు మరియు ఎక్స్పైరీ డేట్ అయిపోయిన కూల్ డ్రింక్స్ అమ్ముతున్న శ్రీ తిరుపతి బాలాజీ స్వీట్ హౌస్ ఓనర్స్.ఇదేంటి అని నిలాదీసిన వారిపై నోటికి వచ్చినట్లు దుర్భాషలాడుతూ వారిపై విరుచుకు పడటం జరిగింది.రాఖీ పండుగ సందర్భంగా మిఠాయి దుకానాలకు గిరాకీ ఎక్కువగా ఉంటుందని, నాణ్యతలేని స్వీట్లు తయారు చేస్తూ అధికంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో పండుగను వాడుకొని, ఎక్స్పైరీ డేట్ అయిపోయిన కూల్ డ్రింక్స్ ను, మరియు కల్తీ స్వీట్లు ఎక్కువగా అమ్ముతున్నారు. ఇలాంటి షాపులపై ఫుడ్ డిపార్ట్మెంట్ వారు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# క్రీడలలో గెలుపుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ



**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల స్థాయి స్కూల్ గేమ్స్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ లితెలంగాణ ఆదర్శ పాఠశాల చింతపల్లి మండలం నందు సోమ, మంగళవారం బాల బాలికలు కబడ్డీ, ఖో -ఖో మరియు వాలీబాల్ పోటీలు నిర్వహించారు ఇందులో 14 సంవత్సరాల లోపు మరియు 17 సంవత్సరాల లోపు బాల బాలికలు కబడ్డీ, ఖో -ఖో మరియు వాలీబాల్ క్రీడల్లో టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ గెలుపొందిన వారికి బహుమతులు స్పాన్సర్ చెట్లపల్లి హరిప్రసాద్ అందజేశారు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు బహుకరణదాత కు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ గురువా రావు, ప్రిన్సిపాల్ రైఉన్నిసభేగం స్థానిక సర్పంచి ముచ్చర్ల యాదగిరి, ఎంపీటీసీ నల్లవెల్లి సదానందం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకలలో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి



**శుభ తెలంగాణ** :మండలంలోని గొడుకొండ్ల జె.పి మహల్ పంక్షన్ హాల్ లో తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కుమార్తె శివాణి యాదగిరి గౌడ్ వివాహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట మాజీ యం.పి.టి.సి పందుల యాదయ్య,సిమర్ల శ్రీను యాదవ్,వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
గురువారం | మేడ్చల్
31 ఆగస్టు 2023
www.subhatelangana.in



# అక్రమ అరెస్టులను ఆపలేరు

● బిఎస్పి మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య




**శుభ తెలంగాణ :**చింతపల్లి మండలంలోని అనాజిపూర్ బహుజన నాయకులు గత కొద్దిరోజులుగా బహుజన బిడ్డ అయినా సూర్యపేట ప్రాంతానికి చెందిన ఒట్టే జానయ్య యాదవ్ మరియు అతను అనుచరులు కుటుంబ సభ్యులపై రెడ్డి కులాహంకారంతో అధికార మదంతో మంత్రి జగదీశ్ రెడ్డి రాజకీయ కక్షతో భాగంగా ఒకేరోజు 71 అక్రమ కేసులు బనాయించి చేస్తున్న రాక్షస క్రీడకు వ్యతిరేకంగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇచ్చిన చలో సూర్యపేట కార్యక్రమంలో భాగంగా చింతపల్లి బిఎస్పి మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య సూర్యాపేట కార్యక్రమానికి హాజరయ్య క్రమంలో బయటకు వెళ్లకుండా హౌస్ అరెస్ట్ చేశారు ఈ ఘటన ఉద్దేశించి బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ముదిగొండ. మొగులయ్య మాట్లాడుతూ ఒట్టే జానయ్య యాదవ్ పై జరుగుతున్న కులంకార మంత్రి జగదీశ్ రెడ్డి కుట్రలను చిత్తు చేసి జానయ్య యాదవ్ న్యాయం జరిగే వరకు బీఎస్పీ పార్టీ బహుజనులకు అండగా ఉంటూ జానయ్య యాదవ్ ని కాపాడుకుంటామని రాబోయే ఎన్నికల్లో మదమెక్కిన మంత్రిని చిత్తుచిత్తుగా ఓడిస్తామని బహుజనుల జోలికొస్తే ఏనుగుల గుంపుతో తొక్కిస్తామని హెచ్చరిస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కంబల్లపల్లి యాదగిరి పల్లె శ్రీకాంత్ నల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను గుత్తా గారితో కలిసి ఆశీర్వదించిన వడ్త్య దేవేందర్ నాయక్



**చింతపల్లి శుభ తెలంగాణ :** నల్లగొండ పట్టణంలో ఈరోజు జరిగిన చిన్ని శ్రీ, భాను ప్రకాష్ వివాహ వేడుకల్లో తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ . ఈ శుభ సందర్భంలో ఆయనతో పాటు దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, సీనియర్ జర్నలిస్టు కరుణాకర్, వలసాని వెంకన్న, దేవరకొండ పట్టణానికి చెందిన ఇతర ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు

# కెసిఆర్ హయాంలోనే కళాకారులకు మంచి గుర్తింపు: యాటసంధ్య

వేతనాలు పెంచినందుకు కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలియజేసిన కళాకారులు





**శుభ తెలంగాణ** : తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగులకు పిఆర్సి 2020 ఉత్తర్వులను అనుసరించి ,2021నుండి 2023 వరకు 30 శాతం వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులను జారీ చేసిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సాంస్కృతిక సారధి యాట సంధ్య హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళాకారులము సంబరాలను జరుపుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్రం సాధించడానికి కళాకారుల పాత్ర అన్నిటికన్నా ముఖ్యమైనదని, ముఖ్యమంత్రి కెసిఆర్ గుర్తించి గత 8 సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 583 మంది కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని,తెలంగాణ రాష్ట్రంలో కళాకారులు కాళ్లకు గజ్జ కట్టి,భుజానికి గొంగడేసుకుని రాత్రి, పగలు అని తేడా లేకుండా కష్టపడి ముఖ్యపాత్ర పోషించారని, కళాకారులకు కూడా గుర్తింపు ఉండాలని ప్రపంచ దేశాలలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కళాకారులను తన ఒడిలో పెట్టుకొని చూసుకుంటున్నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై పాటలు రాసి ప్రజలకు వివరించే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా భాష సంచాలక సమాచారకులు మామిడి హరికృష్ణ,సాంస్కృతిక సారధి చైర్మన్ రసమయి బాలకిషన్,సాంస్కృతిక శాఖ మాత్యులు శ్రీనివాస్ గౌడ్,భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి లకు జిల్లా సాంస్కృతిక సారథి కళాకారిని యాట సంధ్య కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్ వాడి కేంద్రంలో వృక్ష రక్షాబంధన్

**శుభ తెలంగాణ :** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలోని 5వ అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం వృక్ష రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,అంగన్ వాడీ టీచర్ ఇమ్మడి పద్మ చెట్లను రక్షించాలనే సందేశంతో పర్యావరణ హితమైన రాఖీని తయారుచేసి చిన్నారులతో కలిసి మొక్కను నాటి అంగన్ వాడీ ప్రాంగణంలోని చెట్టుకు రాఖీ కట్టి మొక్కలపై ఉన్న ప్రేమను చాటారు,ఈకార్యక్రమంలో ఆయా ముత్యాలు,గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు షాక్.. బీజేపీలో చేరికలు

ప్రభాస్ నాయక్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు
నియోజకవర్గంలో పార్టీకి పునర్ వైభవం
డోర్నకల్ లో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయం



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :** డోర్నకల్ లో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని నియోజకవర్గ ఆశవాహ అభ్యర్థి, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో నర్సింహులపేట మండలం కొమ్ములవంచ, జయపురం శివారు బక్క తండాకు చెందిన సుమారు 15 మంది బీఆర్ఎస్ కార్యకర్తలకు భాజపా జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో భాజపా పార్టీ బలోపేతానికి బానోత్ ప్రభాస్ నాయక్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీలో చేరుతున్న కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. డోర్నకల్ లో ప్రభాస్ నాయక్ రాకతో నియోజకవర్గంలో పార్టీ పటిష్టంగా బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. అనంతరం డోర్నకల్ నియోజకవర్గ ఆశవాహ అభ్యర్థి, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్ మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోడి పాలనకు ఆకర్శితులై పలువురు యువత బిజెపిలో చేరుతున్నారని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ఎంతో ప్రగతి సాధించింది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం సురేష్, భాజపా నాయకులు ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# పహిల్వాన్ పూర్ సర్పంచ్ కు పితృవియోగం

● అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామ సర్పంచ్ తుమ్మల వెంకటరెడ్డి యొక్క తండ్రి తుమ్మల నారాయణరెడ్డి మరణించడంతో వారి అంత్యక్రియలకు భువనగిరి శాసనసభ్యులు శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి యొక్క పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పైల్ల రాజా వర్ధన్ రెడ్డి, ఎంపీపీనూతి రమేష్ రాజు,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సూరకంటి వెంకట్ రెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్,సోలిపురం సాగర్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి, బొల్ల శ్రీనివాస్, పల్సాం రమేష్, చెరుకు శివయ్య, జక్కా వెంకట్ రెడ్డి, వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, కంకల కిష్టయ్య,పోలేపాక బిక్షపతి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎంపీడీవో ను శాలువాతో సన్మానించిన కెవిపిఎస్ నాయకులు



**శుభ తెలంగాణ :**నర్సింహులపేట మండల కేంద్రంలో నూతనంగా అధికార బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో భారతి గారిని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) అధ్యక్ష కార్యదర్శులు కురంది సురేష్ మందుల యాకూబ్ పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మండలంలో ఉన్నటువంటి ప్రజా సమస్యలు ఎంపీడీవో దృష్టికి తీసుకెల్లి గ్రామాల్లో దళితుల సమస్యలపై సుదీర్ఘంగా ముచ్చటించారు

# వలిగొండ పోలీస్ స్టేషన్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు

● కృతజ్ఞతలు తెలియజేసిన ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్




**శుభ తెలంగాణ :**వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వలిగొండ ఎస్సై పెండ్యాల ప్రభాకర్ కి ఎస్ఎఫ్ఐ మండల నాయకురాలు కావ్య రాఖి కట్టి శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ దేశంలో ఆడపిల్లలపై జరుగుతున్న దాడులు అరికట్టాలన్నారు మీ ద్వారా ఆడపిల్లలకు రక్షణకు మరింత ముందుండాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు,జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,మండల ఉపాధ్యక్షులు వేముల జ్యోతిబాస్,లక్ష్మణ్,శివమణి,విష్ణు,తదితరులు నాయకులు పాల్గొన్నారు

# కుసంగి గ్రామంలో పర్యటించిన త్రిశమ్మ

- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ఎవ్వరు అదైర పడొద్దు అండగా మేమున్నాం
- కుసంగి గ్రామంలో దళితులందరికీ దళిత బంధు అందించాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దళితులందరికీ దళిత బంధు కాంగ్రెస్ ప్రభుత్వం తరపున మేము అందిస్తాం
- గ్రామంలో దామోదర్ రాజనర్సింహ చేసిన అభివృద్ధి కనబడుతుంది
- త్రిష దామోదర్ రాజనర్సింహ

**శుభ తెలంగాణ :** మండల పరిధిలోని కుసంగి గ్రామ పంచాయతీలలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించిన అందోల్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనరసింహ కూతురు త్రిష. ఈ సందర్భంగా వారు కుసంగి గ్రామపంచాయతీలో ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై 2024 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ధరణి పోర్టల్ రద్దుచేసి పోడు భూములకు పట్టాల పంపిణీ, 500కు వంట గ్యాస్ వివిధ గ్రామలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు ,కావున ప్రజలందరూ రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈ రోజు కుసంగిలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు నిమ్మ రమేష్,యువజన కాంగ్రెస్ అద్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,ఎంపీటీసీ సభ్యులు లచమ్మ అంజయ్య, గ్రామ పార్టీ అద్యక్షులు సుబ్బారావు,యువజన కాంగ్రెస్ అద్యక్షులు మాణిక్యం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజయ్య,నారాయణ గౌడ్,బేగరి గోపాల్,శంకరయ్య,రామగళ్ల శివయ్య,బాలుసాయిని దుర్గయ్య,బాయికాడి బాలయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు వెంకట్ గౌడ్,పాండు,శంకర్,శ్రీకాంత్,సిద్దు, సతీష్,గంగయ్య,ఆంజనేయులు,అనిల్ గౌడ్,పాల్గొన్నారు.

# జై గణేష భక్తి సమితి మెదక్ జిల్లా ఏగ్జిక్యూటివ్ మెంబర్ గా నరేష్



**శుభ తెలంగాణ** : మండలంలోని కాద్లూర్ గ్రామానికి చెందిన వడ్ల నరేష్ కుమార్ (నరేష్ చారి) నీ జై గణేష భక్తి సమితి మెదక్ జిల్లా ఏగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు జైన్ కుమార్ చారి,రాష్ట్ర కార్యదర్శి సంతోష్ కుమార్ గారు తెలపడం జరిగింది జై గణేష భక్తి సమితి మెదక్ జిల్లా ఏగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించినందుకు నరేష్ చారి కృతజ్ఞతలు తెలిపారు

# సోదరి భవాని పెంపొందించడం కోసమే రాగి



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :** నర్సింహులపేట మండలం మహబూబాబాద్ జిల్లా పెద్దనాగారం స్టేజీ గ్రామ పంచాయతీ పరిది లో శ్రీ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో విద్యార్థుల మధ్య తరతమ్యలకు అన్న చెల్లెలు ల కలసిమెలిసి ఉండాలని ఉద్దేశం తో రాఖీ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ బిక్షయ్య టీచర్స్ శారదా, ఉష మంజుల విజిత, మధు తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ హై స్కూల్ లో రక్షాబంధన్ వేడుకలు...

**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** జగద్గిరిగుట్ట రాఖీ రక్షబంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు. అన్నా చెల్లెలు లేదా అక్క తమ్ముళ్లు మధ్యన ప్రేమానురాగాలకు సూచికంగా ఈ పండుగను జరుపుకుంటారు. అని బాపూజీ. హై స్కూల్ కరస్పాండెంట్ నవ్య ప్రభాకర్ రావు అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని బాపూజీ హైస్కూల్ లొ రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు మాట్లాడుతూ అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమ సూచికంగా సోదరి కట్టే. రాఖీ అని పిలిచే ఒక పట్టిని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం రాఖీ అనగా రక్షణ బంధం ఇది అన్న చెల్లెలు అక్క తమ్ముళ్లు జరుపుకునే మహెూత్తరమైన పండుగ చెల్లి తన అన్నయ్య మహెూన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేది ఈ రాఖి సాధారణంగా జంధాన్ని ధరించేవారు ఈరోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు. ఉపనయానం అయినవారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రి పూజ చేసి కొత్త యజ్ఞా పవితాన్ని ధరించి పాతది తీసివేస్తారు అని అన్నారు.ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు నాగిరెడ్డి, సత్యనారాయణ, రమేష్,జగదీష్, రేణుక, సుజాత మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com